# డైవోర్స్

## ఎ.జి. లక్ష్మి

ఇంటి ముందు ఆటో దిగాడు రాంబాబు. ఎదురుగా గుమ్మంలో ఎల్లోకలర్ వట్టుచీరలో అరవిరిసిన ముద్దబంతిలా నిల్చున్న భార్యను చూసి ఆనందంగా ఆటోవాడికి వదిరూపాయ లిచ్చి చిల్లర అడక్కుండా సూట్‌కేస్ తీసుకుని మహారాజులా ఇంట్లోకి నడిచాడు.

"అరె! రేపుకదా వస్తానన్నారు!" సంభ్రమంగా భర్తను చూసింది శోభ.

"ఏమిటింత గ్రాండ్ వెల్‌కమ్" దగ్గరగా రాబోయాడు.

"ఆగండి. ముట్టుకోకండి. నేను పిన్నిగారితో కలిసి గుడికి వేలుతున్నాను. మీరింకా స్నానం చెయ్యలేదు."

"అందుకా ఈ ముస్తాబు. నాకోసం కాదన్న మాట" మొహం చిన్నదిగా చేసుకున్నాడు.

"మీరు రేపొస్తారుకదా అని ఈ రోజు కనకదుర్గ గుడిలో సహస్రనామార్చనకు బయల్దేరాం" అంది వివరిస్తూ.

"అంటే నేనీరోజు వచ్చినందుకు అపాలజీ చెప్పాలా?" ఉక్రోషంగా అన్నాడు.

"ఛా! అవేం మాటలండీ. మీకంటే గుడెక్కువా ఏంటి?"

"మరయితే గుడికి పిన్నిగార్ని వెళ్ళిపొమ్మను. మనిద్దరం సాయంత్రం వెళ్దాం" ఆశగా సజెషన్ చేశాడు.

"అయ్యో! భోజనం చేసి పూజెలా చేయించుకుంటాం. అసలావిడ నాకోసమే వస్తున్నది. నా మాటవిని కాఫీ తాగి రెస్ట్ తీసుకుంటూ ఉండండి. నేనొక గంటలో వచ్చేస్తా" అంటూ కాఫీ తయారుచేసి టీపాయ్ మీద పెట్టింది. ఇంతలో పిన్నిగారు "అమ్మాయ్ ఏమిటాలస్యం" అంటూ పిల్చింది. "వస్తున్నా పిన్నిగారూ" అంటూ భర్తవైపు రిక్వెస్టింగా చూసి పూలబుట్ట తీసుకుని బయల్దేరింది. రాంబాబుకు కాఫీ కప్పు పగలగొట్టాలన్నంత కోపం వచ్చింది. కానీ కాఫీ సువాసన అతని కోపాన్ని ఓడించింది. కాఫీ తాగి స్నానం చేశాడు. రాంబాబు ఓ ప్రభుత్వ రంగ సంస్థలో ఎకౌంటెంట్ ఆడిట్ సెక్షన్‌లో. నెలకి పది రోజులు టూర్లకి వెళ్ళవలసి ఉంటుంది. బాచిలర్‌గా ఉన్నప్పుడు ఆ సెక్షన్ బాగానే ఉండేది. పెళ్ళయినప్పటినుండీ అంటే సంవత్సరం నుండీ ఆ సెక్షన్ నుండి ట్రాన్స్‌ఫర్ కోసం ప్రయత్నిస్తున్నాడు. కానీ ఫలితం లేదు.

రాత్రి కాకినాడలో భోజనం చెయ్యకుండానే ట్రెయినెక్కాడు. కాస్త టిఫిన్ తిన్నాడంతే. ఇంటికి వెళ్ళిపోతున్నానన్న హుషారులో ఆకలన్పించలేదు. కానీ ఇప్పుడు ఆకలి దంచుతోంది. వందలమైళ్ళు ప్రయాణం చేసి వస్తే మహాతల్లి మొహం మీద కాఫీ నీళ్ళు పోసి గుడికి చెక్కేసింది. వంటాలేదు ఏమీలేదు. పూజ చేసుకుని ఉపవాసం ఉందామని ప్లానే సుంటుంది రాక్షసి. మొగుడనేవాడు ఇంటికి ఏ క్షణానన్నా వస్తాడన్న ఇంగితమేలేని జ్ఞాన శూన్య నా భార్య. కసిగా అనుకున్నాడు. ఆకలి తో కోపం ఇంకా ఎక్కువయ్యింది. ఆవిడొచ్చే దెప్పుడు, వండిపెట్టేదెప్పుడు అనుకుంటూ బట్టలేస్కుని తాళం వేసి ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

పూజ పూర్తయ్యేసరికి పదయ్యింది. 'అయ్యో! ఆఫీసుకు టైమైపోతోంది. హాఫ్ డేలీవ్ పారేసి వంట చెయ్యాలి' అనుకుంటూ పరుగు పరుగున వచ్చింది శోభ. తాళం వెక్కిరించింది. 'చచ్చాను. ఈ మహానుభావుడికి కోపం వచ్చేసుంటుంది. రాగానే అన్నీ రడీగా లేవని ఉడుకుమోత్తనం వచ్చుంటుంది. ఏం చెయ్యాలిప్పుడు? లంచ్‌లో వస్తాడ్లే. అప్పటికి వంట చేసెయ్యాలి' అనుకుంటూ వంట చేసేసింది. పకటిన్నరయ్యింది రాలేదు. ఫోన్ చేసింది. "ఈ రోజు నేను లీవ్ పెట్టేశాను. వంట చేసేశాను. భోంచెయ్యొచ్చురండి" అని "నేను హోటల్‌లో భోంచేశాను" అని ఫోన్ పెట్టేశాడు రాంబాబు. చేసేదేంలేక తాను భోంచేసి పడుకుంది. సాయంత్రం వస్తాడ్లే. చాదస్తం మొగుడు చెబితే వినడు. కొడితే ఏడుస్తాడు అని నవ్వుకుంటూ నిద్రపోయింది. అయిదున్నరకి కాలింగ్‌బెల్ పిలుపుకి మెలుకువొచ్చింది శోభకి.

'వచ్చారా' అంటూ తలుపుతీసి ఆవలించింది.

"అమ్మగారికి నిద్రాభంగం అయ్యిందేమో పాపం" ఆమె వంక చూడకుండా అన్నాడు రాంబాబు.

"ఇంక చాల్లెండి కోపం. ఎప్పుడు భోం చేశారో ఏమిటో పాపం. భోజనానికి రండి" అంది చేతులు కడుక్కుంటూ.

"ఏమీ అక్కరలేదు. నీకింకేమన్నా పనులున్నాయేమో చూసుకో" స్నానానికి వెళ్తూ అన్నాడు.

"సారీ అండీ."

"మూడు రోజుల తర్వాత అయిదొందల మైళ్ళు ప్రయాణం చేసొస్తే గొప్పగా స్వాగతం చెప్పావులే" కసిగా అన్నాడు.

సుజాతకి మెల్లిగా కోపం పశ్చాత్తాపాన్ని రీప్లేస్ చేస్తూ వస్తోంది. అయినా సహనాన్ని అరువు తెచ్చుకుని ఊరుకుంది.

"ముష్టోడికి బ్రూ కాఫీ పోస్తారా ఎవరైనా?" నవ్వించబోయింది.

"నువ్వు నా కోసం ఏమీ కష్టపడక్కరలేదు. నేనీరాత్రి మళ్ళీ వైజాగ్ వెళ్తున్నాను. నువ్వు డిస్టర్బెన్స్ లేకుండా పూజలు చేసుకో" అంటూ సూట్‌కేస్ సర్దుకోవడం మొదలు పెట్టాడు. శోభకి ఆగ్రహం కట్టలు తెంచుకుంది.

"వెళ్ళండి. బెదిరిస్తున్నారా! ఊరుకునేకొద్దీ ఎక్కువ చేస్తున్నారు. గుళ్ళోకెళ్ళడం తప్పా! మీరొక్కరే కష్టపడి వచ్చారా! నేను మాత్రం మూడు రోజుల నుంచీ ఎంత ఎదురు చూశాను. ఒక్కదానికీ ఎంత బోర్ కొట్టిందో మీకేం తెలుసు."

"నీకు బోరేంటి? పిన్నిగారితో కలిసి ఎంటర్‌టైన్‌మెంట్ కోసం చక్కగా ప్రోగ్రామ్స్ వేసుకుని ఎంజాయ్ చేస్తావ్. నేనేగా పిచ్చివాడిని!"

"ఏంటండీ! మీరెన్నిసార్లు టూర్లు వెళ్ళలేదు. ఎన్నిసార్లు రాలేదు. ప్రతిసారీ ఇలా చేశానా? ఇంత గొడవ చెయ్యాలా? అంటే నేను ప్రాణనాథా! అంటూ ప్రాణాచారం పడుకుని ఉండాలా మీకోసం?"

"ఎవడుండమన్నాడు. నీ ఇష్టం వచ్చినట్టుండు" అంటూ సూట్‌కేస్ తీసుకుని వెళ్లిపోయాడు రాంబాబు.

ఒక్కసారిగా దుఃఖం ముంచుకొచ్చింది శోభకి. ఆయన రాకకోసం ఎంత ఎదురు

చూసింది తను. అమ్మవారి వూజ చేస్తే ఇలా అయ్యిందేమిటి. ఆలోచిస్తూ కూర్చుంది. తెల్లవారుతూనే ఒక నిర్ణయం తీసుకుంది. జరిగిందంతా ఆంటీకి, అంకుల్‌కీ చెప్పెయ్యాలని పిన్నిగారికి చెప్పి రెండు జతల బట్టలు తీసుకుని ఇంటికి తాళం వేసి బయలుదేరింది ఆంటీ ఇంటికి.

ఆంటీ శాస్త్రిగారి భార్య. ఆయన రాంబాబు, నుజాతలు వనిచేసే ఆఫీస్‌లో అసిస్టెంట్ మానేజరు. పెళ్ళిళ్ళు చేసి వుణ్యం నంపాదించాలనుకునే మనిషి ఆయన. వక్క వక్క సెక్షన్లలో వనిచేస్తున్న శోభా రాంబాబుల కుల గోత్ర శాఖాదులు ఆరాతీసి ఇద్దరితో మాట్లాడి తర్వాత పెద్దల్ని పిలిచి మాట్లాడి పెళ్ళి చేసిందాయనే. ఈ నంబంధం కుదర్చడంతో ఎక్కడిదో బీరకాయ పీచు బంధుత్వం కూడా కలిసింది. దానితో రాకపోకలు చేసుకునే చనువొచ్చింది. అందుకే ఇవ్వుడు శోభ నరానరి బట్టలు తీసుకుని శాస్త్రిగారింటికొచ్చేసింది.

విషయం ఇంట్రడక్షన్ ఇచ్చింది శోభ వస్తూనే ఆంటీగారికి. ఆవిడ కాఫీ ఇచ్చి "అబ్బాయికి ముక్కుమీద కోవం ఉందన్న మాట. ఇన్ని రోజులూ చెప్పావుకావేం?" అన్నారు నవ్వుతూ.

అక్క తన స్నేహితురాళ్ళతో కలిసి నువ్వు చిన్న పిల్లవు మా ఆటలోకి పనికిరావు అని వెళ్ళగొట్టేసినవుడు కోవం వచ్చిన చిట్టి చెల్లాయి తల్లి దగ్గరికి పోయి ఇన్ని రోజులూ అక్క అమ్మకి తెలీకుండా తీసుకుపోయిన బెల్లం, చింతవండుల రహస్యం చెప్పేసినట్టు శోభ రాంబాబు గురించి మొత్తం చెప్పెయ్యాలని నిర్ణయించుకుంది నాందిగా "ఇన్నిరోజులు అడదానికి నహనం ఉండాలి. ఇంటి గుట్టు దాచాలని ఊరుకున్నానాంటీ. ఇక మీకు చెప్పకుండా ఉండలేను" అంది దృఢంగా పీటలాక్కుని కూర్చుని ఉల్లిపాయలు వలుస్తూ. ఆంటీగారు కూరలు తీసుకుని కత్తిపీట ముందు కూర్చున్నారు తీరిగ్గా.



"అనలాయన వట్టి అనుమానం మనిషాంటీ" అంది బాంబు పేలుస్తున్నట్టు. ఆవిడ వంకాయ కన్నున తరగబోయి ఆగిపోయారు ఆశ్చర్యంగా. "ఊ! అన్నారు. ప్రొసీడ్ అని ధ్వనించేట్టు. శోభ గొంతు నవరించుకుంది.

"ఎంతసేవూ మీ సెక్షన్‌లో వుల్లారావు మంచాడు కాదు. దొంగ చూవులు చూస్తాడు. నువ్వు మాట్లాడకు. ఎల్లారావు మంచాడు కాదు. వుచ్చు జోకులేస్తాడు నువ్వు నవ్వకు అంటూ నన. నేనాఫీసులో రెండేళ్ళబట్టీ వని చేస్తున్నాను. ఎవరెలాంటివాళ్లు నాకు తెలీదా!" అని నిట్టూర్చింది.

"ఆయనొ్కశాడిస్టంటీ" అందిరెండో బాంబు పేలుస్తున్నట్టు.

"ఆహా!" అన్నారు ఆశ్చర్యంగా అయితే మొదటి బాంబంత ఎఫెక్ట్ చూపించలేదు ఆంటీ ఫేస్‌లో

"నా ఫ్రెండ్స్ ఇక్కడే ఉన్నారాంటీ. ఎవ్వుడైనా వాళ్ళతో వెళ్ళి ఒక్క రోజు గడువుతానంటాను. ఒవ్వుకోరు. నువ్వు లేకుండా

నేనుండలేనంటారు. అంతా వట్టిదే నాంటీ. నేను నా ఫ్రెండ్స్ దగ్గరకెళ్ళి ఎక్కడ సుఖపడిపోతానో అని ఈయనకి ఈర్ష్యన్న మాట. వాళ్ళేమో నావి బానిన బుద్ధులని తిడతారు."

తలపంకించారాంటీ.

"ఇంటికెవరన్నా చుట్టాలొస్తే చాలు మొహం ముడుచుకుంటారు. నువ్వే రమ్మని రాసుంటావు" అంటారు.

"ఎందుకుటా?"

"రాత్రికి తన బెడ్ వదలాల్సి వస్తుందని భయం" చెవిలో చెప్పింది.

"ఆ తర్వాత?"

ఒక్క నిమిషం గుర్తు చేసుకుందుకు ఆగింది శోభ.

"ఆ! ఆయనకి స్వతంత్రభావాలంటే గిట్టవ్. నాకో వ్యక్తిత్వమంటూ ఉండకూడదాంటీ!"

"అంటే?"

"అంటే ఇద్దరం బజారుకెళ్లామనుకోండి. ఆయనకి నచ్చిన చీరే నేను తీసుకోవాలి. నేను చామనచాయ కదా! అయినా ఈయనగారక్కడ చిలకపచ్చ చీరలు, ముదురు నీలంవి, నలుపు మీద తెల్లచుక్కలున్నవి ఇంకా వెర్రిమొర్రి జరీ చీరలు సెలెక్షన్ చేస్తారు. అవి నాకు బాగోవండీ అంటే కోపం. నువ్వు కట్టుకునేది నా కోసమే కదా! నాకు నచ్చితే సరిపోదా అని వాదన. మళ్లీ బడాయెక్కువ. ఊర్లు తిరుగుతుంటారు కదా! అక్కడ కనబడిన అడ్డమైన చీరా బోలెడు రేటు పోసి తెస్తారు. అంతంత డబ్బు తగలేసి పిచ్చి చీరలు తెస్తే మీకు మాత్రం బాధెయ్యదా చెప్పండి."

"అవును కదా మరి" అన్నారావిడ కూర కొయ్యడం ముగించి.

"అలా అంటే. చీరలో నా ప్రేమ చూడు డబ్బులు కాదు" అంటూ అతి తెలివి."

"చ్చొ! చ్చొ! చ్చొ!"

ఆయనతో కష్టాలు అన్నీ ఇన్నీకావు. తల్లిలాంటి వారని మీకన్నీ చెప్పేశాను అంది వలిచిన ఉల్లిపాయలు బుట్టకెత్తుతూ.

"నువ్వేం బాధపడకమ్మాయ్! ఇవన్నీ మీ అంకుల్‌చేత అడిగించి కడిగేద్దాం" అన్నారావిడ అనునయంగా.

"ఇంక అనవసరమండీ! ఆయనకీ నాకూ పడదు. శోభనం రోజు ఎంతో అందంగా మల్లెపూల జడ కుట్టారా! ఈయనంటారు 'మల్లెలెందుకు కుట్టారు. చామంతులైతే బావుండు' నని నేనప్పుడే అనుకున్నాను. ఇలాంటి లోకవిరుద్ధం మనిషికీ నాకూ నడవదని. కానీ కల్యాణ గీత అలా ఉందని సరిపెట్టుకున్నాను. ఇక నా వల్ల కాదు. ఈ దుర్మార్గుడితో పడలేను. ఈ సంసార రథం ఈడ్చలేను. మా పెళ్ళి మీరు చేశారు కాబట్టి మాకు విడాకులు కూడా మీరే ఇప్పించి పుణ్యం కట్టుకోండి" అంటూ ఆంటీ గారి భుజం మీద తలవాల్చి కన్నీళ్ళు టపటపా కార్చింది శోభ.

"తప్పకుండానమ్మా! నువ్వు ధైర్యంగా ఉండు" అన్నారు ఆంటీ.

★★★★

ఆరోజు ఆదివారం. అప్పటికి మూడు రోజులయ్యింది. రాంబాబు వైజాగు వెళ్ళి ఉదయమే రాంబాబు దిగుతాడని ఊహించింది శోభ. అందుకే ప్రొద్దున్నే కాఫీతాగి బయలుదేరి వెళ్ళింది "లాయర్‌ని కలిసొస్తానాంటీ" అంటూ.

తొమ్మిది గంటలకి ఇంటికొచ్చిన రాంబాబుకి తాళం కనిపించింది. కంగారుగా పిన్నిగార్ని అడిగాడు. ఆవిడ అరగంట ఇండెరెక్టుగా నిమ్మురాలాడి అరకప్పు టీ ఇచ్చి, కీస్ ఇచ్చి ఇన్‌ఫర్మేషన్ కూడా ఇచ్చింది. తాళం తియ్యకుండానే శాస్త్రిగారింటికి పరిగెత్తాడు రాంబాబు.

"శోభ వచ్చిందాండీ?" తలుపు తియ్యగానే అడిగాడు రాంబాబు. "రా బాబూ! శోభ ఫ్రెండింటికి వెళ్ళింది" అందావిడ. శాస్త్రిగారు "ఏమిటిది రాంబాబూ!" అడిగారు ఆప్యాయంగా. రాంబాబు బరస్ట్ అయ్యాడు. "అంతా నా ప్రారబ్ధం" అంటూ కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు. "ముందు కాఫీ తాగి వివరంగా చెప్పు" అంటూ కాఫీ ఇచ్చారంటీ.

"అసలేమిటి సంగతి?" శాస్త్రిగారు అడిగారు.

"మా ఇద్దరికీ కుదరదండీ" అన్నాడు రాంబాబు విషాదంగా.

"ఎందుకని?"

"ఎందుకంటే శోభ అస్సలు నన్నర్థం చేసుకోదు. వీడేంమొగుడున్నట్టు చూస్తుంది. ఎప్పుడూ ఫ్రెండ్స్ అంటుంది. సినిమాలకీ, షాపింగ్‌లకీ వాళ్ళతో వెళతానంటుంది. నాతో షాపింగ్ పిల్లిని చంకనేసుకుని వెళ్ళినట్టుంటుందట. నాకేమీ తెలీదుట. అయోమయాన్నిట. తన హాస్టల్‌మేట్స్‌తో కలిసి ఆ రోజులు గుర్తు చేసుకోవాలని ఉంటుందట. ఒక్కోసారి రాత్రి కూడా ఫ్రెండ్స్ ఇంట్లో ఉంటుంది. నేనిక్కడ ఒక్కడినీ ఏడుస్తున్నా నన్న ఇంగితముండదు.

"బాగానే ఉంది. కొంచెం చిన్న పిల్ల వేషాలు ఉన్నట్టున్నాయ్ బాబూ" అన్నారు ఆంటీగారు. "పక్కింటి పిన్నిగారితో గుళ్ళకీ, గోపురాలకీ తిరుగుతూ ముసలి వేషాలు కూడా వేస్తుందండీ. అంతేకాదు. మాట్లాడితే చిరంజీవి, చిరంజీవి అంటూ ఎగురుతుంది. ఘోరంగా అభిమానిస్తుంది. నాకు తలకొట్టేసినట్టు ఉంటుంది."

"దాందేముందిలే రాంబాబూ! మీ ఆంటీ కూడా ఎన్టీఆర్‌ని అభిమానించేదిలే" శాస్త్రిగారు నవ్వుతూ అన్నారు.

"ఎన్టీఆరంటే ముసలాయన. ఆయన్నభిమానించినా తప్పులేదు."

"ఇప్పుడు ముసలాడయ్యాడు కానీ మా చిన్నప్పుడు ఆయనా కుర్రవాడే కదా!"

"అయినా పిన్నిగారు మహా సాధ్వి. పూజనీయురాలు. ఆవిడకూ శోభకూ పోలికేంటంకుల్."

"ఇప్పుడంటే పెద్దదై పూజనీయురాలయింది. కానీ మా పెళ్ళికి ఆంటీ పదహారేళ్ళ పిల్లే కదా!"

"అంటే ఏమంటారు. ఇంకో ఇరవయ్యేళ్ళ తర్వాత శోభ కూడా పెద్ద ముత్తయిదువ అవు

## రాజ్ బబ్బర్‌కి ఛాన్స్ దొరికింది



ఏ పని అయినా సరైన సమయంలోనే జరుగుతుంది అంటారు. ఇది నిజం! అందుకే రాజ్ బబ్బర్‌కి ఇప్పుడు ప్రకాష్ మెహ్రా చిత్రంలో నటించడానికి ఛాన్స్ దొరికింది. రాజ్‌బబ్బర్ బొంబాయికి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రకాష్ మెహ్రా చిత్రంలో రాజ్ బబ్బర్‌కి సూట్ అయ్యే పాత్ర దొరకలేదు. దాదాపు 11 సంవత్సరాల ముందు రాజ్ బబ్బర్ నాటకాల్లో వేషాలు వేసేటప్పుడు ప్రకాష్ మెహ్రానే రాజ్ బబ్బర్‌కి సినిమాల్లో ట్రై చేయమని సలహా ఇచ్చాడు. కాని తన స్వంత చిత్రంలో మాత్రం ఇప్పుడు ఛాన్స్ ఇచ్చాడు.

## అమృతా భర్త వయసు



అమృతాసింగ్ తనకంటే వయసులో చిన్నవాడైన సైఫ్ అలీని పెళ్ళి చేసుకుంది. మీ కంటే చిన్నవాడ్నే ఎందుకు పెళ్ళిచేసుకున్నారు అని అడిగితే—

"నాకంటే ముందు ఎంతో మంది స్త్రీలు తమకంటే చిన్నవాడ్ని భర్తగా ఎన్నుకున్నారు. ఉదాహరణకి నర్గీస్ తనకంటే వయసులో చిన్న అయిన సునీల్‌దత్‌ని, తనుజాశోము ముఖర్జీని, ఎలిజబెత్ టేలర్ తనకంటే 20 సంవత్సరాలు చిన్న అయిన కాలీ ఫోర్టెన్స్కీని పెళ్ళిచేసుకుంది. సైఫ్ అలీ నాకంటే కేవలం 5, 6 ఏళ్ళు చిన్న" అంటూ చెప్పిందట అమృత.

తుందంటారు. అంతవరకూ నేనావిడతో వేగాలంటారు అంతేనా?" ఆవేశపడ్డాడు.

"చూడు నాయనా! శోభ ఇప్పుడు లాయర్‌తో విడాకుల విషయం మాట్లాడడానికి వెళ్ళింది. కప్పులు తీసుకువెళ్తూ వెళ్తూ వార్త రాంబాబు చెవిన వేశారు ఆంటీ.

"చాశారు అంకుల్. ఆ మాటకొస్తే నా స్నేహితుడే లాయర్‌గా ఉన్నాడు. నేనూ వాణ్ణి కలుస్తాను. నేనివ్వాళ వస్తానని తెలిసే బయటికి వెళ్ళిపోయిందంటే మీరే ఊహించండి ఎంత పొగరుబోతు మనిషో." ఉక్రోషంగా అన్నాడు రాంబాబు.

శాస్త్రిగారు తలవంకించారు అర్థమయ్యిందన్నట్టు.

"హనీమూన్‌కి మైసూరు తీసుకువెళ్తే అక్కడ బృందావన్ గార్డెన్స్‌లో సగం నడిచి ఇక నాచేత కాదని కూర్చుంది. అప్పుడే అనుకున్నాను. నాతో జీవితాంతం నడిచేరకం కాదని. సరే! నేవస్తానండీ" లేవబోయాడు.

ఇంతలో శోభ వచ్చింది. హాల్లో కూర్చున్న ముగ్గురి వంకా చూసింది. "లాయర్‌తో అన్నీ మాట్లాడానాంటీ. విడాకులు తీసుకోవడానికి సరివడ కారణాలున్నాయట. ఈజీగా నాకు విడాకులు దొరఃకుతాయని చెప్పారాంటీ" అంది ఆంటీపక్క కూర్చుని. "నే వెళ్ళొస్తానండీ" అంటూ విసురుగా లేవబోయిన రాంబాబుని "కూర్చో" అని చెయ్యి పట్టుకుని కూర్చోబెట్టారు శాస్త్రిగారు. "మీరిద్దరూ ఒక్క మాట వినండి. మీకసలు కష్టం, సమస్య అంటే ఏమిటో తెలీక సిల్లీ రీజన్స్‌ని భూతద్దంలో నుంచి చూసి భ్రమపడుతున్నారు. నిజమైన కష్టం కలిగినపుడు ఇప్పుడు మీరు చెబుతున్న సమస్యలు దూదిపింజల్లా తేలిపోతాయి" అంటూ ఇద్దరివైపూ చూశారు శాస్త్రిగారు. శోభ లేచి లోపలికి, రాంబాబు బైటికి వెళ్ళిపోయారు.

రెండురోజుల తర్వాత పొద్దున్నే పరిగెత్తుకుంటూ వచ్చాడు రాంబాబు. ఏమయ్యింది బాబూ అడిగారాంటీ తలుపుతీస్తూ.

"నర్సాపురం నుండి మా మావగారు టెలిగ్రాం ఇచ్చారు. మా అత్తగార్కి సీరియస్‌గా ఉందట" అన్నాడు.

"ఎప్పుడొచ్చిందండీ టెలిగ్రాం" అంటూ బావురుమంది శోభ.

"ఇప్పుడే! వెంటనే ఇలా వచ్చాను" అన్నాడు.

కన్నీరు మున్నీరవుతున్న శోభను చూసి "మీ అమ్మగారికి ఒంట్లో బావుండి ఉండదు. మనం వెళ్ళి చూసి వద్దాం" అన్నాడు. ఓదార్పుగా రాంబాబు.

"నేను సాయంత్రం నర్సపూర్‌కి టిక్కెట్స్ తెప్పిస్తాను. మీరు బట్టలవీ సర్దుకోండి అన్నారు శాస్త్రిగారు. శోభ, రాంబాబు ఇంటికి వెళ్ళిపోయారు. ఆరోజు తనే వంటచేసి శోభచేత తినిపించాడు రాంబాబు. సాయంత్రం స్టేషన్‌కి ఆంటీ, అంకుల్ వచ్చారు. "మీరు వచ్చేసరికి ఇక్కడంతా సిద్ధంగా లాయర్ నడిగిపెడతాను" అన్నారు శాస్త్రిగారు. ఇద్దరూ తలెత్తలేదు. మర్నాడుదయమే ట్రైన్ దిగి ఇంటికి రిక్షా ఎక్కారు శోభ, రాంబాబు. రిక్షా దిగేసరికి మొక్కలకి నీళ్ళు పెడుతున్న తల్లి ఎదురుగా కనిపించింది శోభకు. పరిగెత్తి వెళ్ళి తల్లి చెయ్యి పట్టుకుంటూ "అమ్మా నీకు వంట్లో బాగాలేదని నాన్నగారు" అని ఆగింది.

"కలేమయినా వచ్చిందా ఏంటి? రండి బాబూ" అని అల్లుణ్ణి చూసి నవ్వి లోపలికి నడిచింది తల్లి.

గెస్ట్‌రూమ్‌లో సూట్‌కేస్ విప్పుతున్న భర్త దగ్గరికి గెంతింది శోభ.

"ఇదేమిటండీ" అంది ఆశ్చర్యంతో మాటలు రాక.

"బహుశా ఆంటీ, అంకులే మనకి ప్రాక్టికల్ లెసన్ చెప్పి ఉండచ్చునేమో అనిపిస్తోంది" అన్నాడు రాంబాబు మెత్తగా నవ్వుతూ.

"అసలిప్పుడు మనం ఏ కారణం వల్ల కొట్లాడుతున్నామో కూడా గుర్తు రావడం లేదు" అంది సిగ్గుగా తలవంచి శోభ. రాంబాబు నవ్వు మృదుమధురంగా వినిపిస్తోంది శోభకి.

●

